


## పక్కాగా పోలింగ్ ప్రక్రియ

రాండమైజేషన్ పూర్తి

కలెక్టర్ అభిలాష అభినవ్

2



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 16 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08



# ప్రతిష్టాత్మకం కన్హా శాంతివనం





### చంద్రబాబుకు హార్ట్ ఫుల్ సెంటర్ స్వాగతం

### కన్హా ఆశ్రమాన్ని సందర్శించిన ఏపి సీఎం చంద్రబాబు

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని కన్హా ఆశ్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ హార్ట్ ఫుల్ సెంటర్ గ్లోబల్ అధ్యక్షుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కమలేష్ డి పటేల్ స్వాగతం పలికారు. దేశంలోనే కన్హా శాంతివనం ప్రత్యేకతను చాటుకుందని చంద్ర బాబు నాయుడు అన్నారు. అనంతరం శాంతి వనంలో అందజేస్తున్న సేవలను ముఖ్యమంత్రికి కమలేష్ పటేల్ వివరించారు. హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ ద్వారా అందజేస్తున్న సేవలను చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. తర్వాత హెలి కాప్టర్ ద్వారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బ్యాలెట్ పేపర్లను తనిఖీ చేయాలి

### నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ

### కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 17వ తేదీన పానుగల్, శ్రీరంగాపూర్, విపనగండ్ల, పెబ్బేరు, చిన్నంబావి మండలాల్లో ..మిగతా 2లో

# 3వ విడతకు సకలం సన్నద్ధం

### పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ

### విధుల్లో అలసత్వం వద్దు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్లోని మండలాలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మీ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈనెల 11 , 14 తేదీలలో ..మిగతా 2లో

# పక్కాగా పోలింగ్ ప్రక్రియ

**రాండమైజేషన్ పూర్తి**

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు.

ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

రాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది ఆర్వోస్, ఓఆర్వోలను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి రెండు దశలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేశామని, మూడవ దశ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. మూడవ దశ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు.

ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాటి పాముల సర్పంచును సన్మానించిన జర్నలిస్టులు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్ట్ తాటిపాముల గ్రామ సర్పంచ్ బోయపల్లి కిషన్ ను సోమవారం నాడు తిరుమలగిరి మండల జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్ట్ బోయపల్లి కిషన్ గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు కిషన్ జర్నలిస్టు గానే కాకుండా తాటిపాముల గ్రామ సమస్యల పరిష్కారం కోసం మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల అభిమానం చుర గొన్నారు, గ్రామంలో సిసి రోడ్లు కుట్టు మిషన్లు ఇందిరమ్మ ఇళ్లను జర్నలిస్టుగా నిరుపేదలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అందజేశారు. అతని సేవలకు గుర్తింపుగా ప్రజలు సర్పంచిగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ బాషా , డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ తిరుమలగిరి మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల వీరస్వామి గౌడ్, గిలగత్తుల వెంకన్న గౌడ్, బేతు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్లను తనిఖీ చేయాలి

మొదటి పేజీ తరువాయి...



నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పాన్గల్, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో పర్యటించారు. పానగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆర్వో లతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు అన్ని ఉన్నాయో లేదో చెక్ చేసిన తర్వాతే సిబ్బందికి పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ బయట అతికించే ఫారం 9 వివరాలు సక్రమంగా రాసి అతికించాలన్నారు. ఈ రెండు విషయాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఏమైనా పొరపాట్లు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాగ్రత్తగా పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులని అడిగి నివృత్తి చేసుకోవాలని, అంతేగాని పొరపాట్లకు మాత్రం తావు ఇవ్వొద్దని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించే సమయంలో అభ్యర్థిని లేదా వారి ఏజెంట్లు మాత్రమే అనుమతించాలని,



వారితో ఎలాంటి మొబైల్ ఫోన్ ను అనుమతించడానికి వీల్లేదని తెలియజేశారు.

**పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ స్థలాల పరిశీలన**


పానగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సర్వవర్గ కమ్యూనిటీ హాల్, పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణల్లో మంగళవారం పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు చేయనున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బృందాలు, గ్రామ పంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా టెంట్లు, భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిగంట కల్లా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలు దేరి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండలాల్లో డిసెంబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడం జరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం, ధన ప్రభావం కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన**

పానగల్, శ్రీరంగాపూర్, పెబ్బేర్ మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్ లో నమోదు చేయాలని సూచించారు ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓ లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# 3వ విడతకు సకలం సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి...



నల్గొండ, చండూరు, మిర్యాలగూడ డివిజన్లలో రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా ఈనెల 17న దేవరకొండ డివిజన్ పరిధిలోని చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, గుండ్లపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాలలోని 2206 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్



కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో చేపట్టడం జరిగింది.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, డీఈవో భిక్షపతి, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతీలాల్, తదితరుల ఆధ్వర్యంలో ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కాగా 3 వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 2647 మంది ప్రిసైడింగ్ అధికారులు, 2959 మంది ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఇందుకుగాను మొత్తం 2206 బృందాలు అవసరం కానున్నాయి. ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు, ఎన్ఐసి ప్రతినిధి ప్రేమ్, తదితరులు ఈ ర్యాండమయేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రజల మనసులు గెలిచిన గులాబీ

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లి
### కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలులి
### ఎలికట్ట గ్రామం నుండి బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ నాయకులు భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి తదితరులు మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఈ రెండేళ్ళ కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా పల్లెల్లో గులాబీ పార్టీకి మంచి ఆదరణ లభించిందని అన్నారు. పార్టీలో చేరివారికి శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ శ్రేయస్సుకోసం కృషిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, అమృత, కృపాద్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ యాదవ్, వెంకటేష్, లోకేష్, చెన్నయ్య, సీమ కుమార్, పిట్టల రాజు, శివ, పిట్టల శ్రీను, జంగం రాజేష్, సూర్య, శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, రాకేష్, రంగయ్య, రమేష్, బోనెష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



## 78 గ్రామాలలో బి.ఆర్.ఎస్.దే ఘనవిజయం...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట నియోజకవర్గం సర్పంచ్ ఎన్నికలు సజావుగా ముగిసాయి. నూతనంగా గెలిచినా సర్పంచులకు, మరియు వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పల రాజేందర్ సిద్దిపేట నియోజకవర్గంలో 91గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించగ ఇందులో కాంగ్రెస్ 5స్థానాల్లో బి జె పి 2స్థానాల్లో ఇండిపెండెంట్ 6స్థానాల్లో గెలవగా బి ఆర్ ఎస్ సర్పంచి నాయకులు 5స్థానాల్లో ఓడిపోవడం చాలా బాధాకరమైన విషయం. అని వ్యక్తం చేశారు. 78స్థానాల్లో బి ఆర్ ఎస్ పార్టీ గెలిచిందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ లీడర్లకు మరియు కార్యకర్తలు ఎవ్వరు కూడా నిరూత్సహ పడొద్దు 78స్థానాల లలో గెలవడం పార్టీకి ఎంతో ఉత్సవం అన్నారు. రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వం మళ్ళీ గత వైభవన్నీ మళ్ళీ మనం చూడబోతున్నాము. బిఆర్ఎస్ జెండా రేపరేపాలాడుతుంది.అది ఆపలేరు. ఎవ్వరు కూడ నిరూత్సహ పడొద్దు. రాబోయే ఎన్నికలు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అన్నారు.

## వందనం కాంగ్రెస్ పార్టీలో బహిష్కరణలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన పలువురు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.వందనం గ్రామ కాంగ్రెస్ శాఖ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పాశం సంజీవ రెడ్డి ఈ బహిష్కరణ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు.వందనం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన కారణంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు.ఈ రోజు నుంచే బహిష్కరణకు గురైన వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని వారిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిగా గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా గట్టి హెచ్చరిక జారీ చేసింది.బహిష్కరణకు గురైనవారు

మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు పాషా కోరిపెల్లి పున్నయ్య షేక్ మొయిన్ ఉన్నారు.

# సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ

### పేద విద్యార్థులకు సేవలందించేందుకు తాము సైతం అంటున్నా తెలంగాణ అమెరికా తెలుగు సంఘం, సీకేఎం పూర్వ విద్యార్థులు





**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశాయిపేటలోని సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సీకేఎం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో అత్యాధునిక సౌకర్యాలతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను తెలంగాణ అమెరికా సంఘం ప్రతినిధులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.

అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యా వైద్య రంగాలు అందరికీ అందుబాటులోకి వచ్చినప్పుడే సమాజంలో చైతన్యము వస్తుందని గ్రహించిన ఓరుగల్లు పుర ప్రముఖులు 1970 వ దశకంలో ఆచార్య చందాకాంతయ్య శ్రేష్టి. ఒక లక్ష విరాళంగా అందించడంతో సి కె ఎం డిగ్రీ కళాశాలకు అంకురార్పణ చేయడం జరిగిందని తెలిపారు.

అనంతరం మార్గదర్శకులుగా పిలిచిన ఆచార్య జయశంకర్ కృషితో ఈ కళాశాల ఎయిడెడ్ కళాశాలగా రూపుదిద్దుతుందని తెలిపారు. అప్పటినుండి ఎందరో ఉన్నత విద్యను అందిపుచ్చుకొని ప్రపంచంలోని వివిధ దేశాలలో వివిధ రంగాలలో స్థిరపడి సేవలు అందిస్తున్నారని తెలిపారు. సీకేఎం కళాశాల విద్యను అందించడంతోపాటు విద్యార్థులు సామాజిక స్పృహను కలిగించినట్లు తెలిపారు. ఎన్నో రంగాలలో ఎంతోమంది ఉన్నత శిఖరాలను అందుకున్నారని తెలిపారు. గతంలో సీకేఎం కళాశాలలో 80 మంది అధ్యాపకులు, 66 మంది బోధనేతర సిబ్బంది , 3 వేల మంది విద్యార్థులు ఉండేవారని ప్రపంచీకరణ నేపథ్యంలో వచ్చిన మార్పులతో క్రమేపి అధ్యాపకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు.

దీనితో చందాకాంతయ్య స్ఫూర్తిని భావితరాలకు అందించాలని సంకల్పంతో ఈ కళాశాల ప్రభుత్వ పరం చేయాలని పాలకమండలి నిర్ణయించడంతో 2023 లో సికేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా మారిందని తెలిపారు. ప్రస్తుత%శీ% మార్కెట్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్, పైతాన్ తదితర కోర్సులకు డిమాండ్ ఉన్నదని తెలిపారు.

తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు ఎం నవీన్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్, మారిటెక్ సంస్థ ప్రతినిధి అనిల్ ఎర్రం రెడ్డి, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం కోఆర్డినేటర్లు కంది విశ్వ, దొంతి రెడ్డి నరసింహారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకుంటూనే మీ కళాశాల కంప్యూటర్ ల్యాబ్ నుండే ‘ లెర్న్ టు ఎర్న్ ‘ అవకాశం కల్పిస్తామని తెలిపారు. కళాశాలకు కావలసిన సౌకర్యాలు మేము అందిస్తామని వాటిని సరిగా చూసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు అధ్యాపకులు దేనిని సూచించారు. సీకేఎం వరంగల్ అలుమ్ని అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఎవరికివారు స్వయంగా క్రమశిక్షణను అలవర్చుకోవాలని అప్పుడే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని సూచించారు. కళాశాలకు, పేద విద్యార్థుల సంక్షేమం కోసం సీకేఎం అలుమ్ని కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎల్ వి ప్రసాద్ రావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి విజయపాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ సతీష్ , ఆయేషా, వసుధ,లైబ్రరియన్ ఎస్ అనిల్ కుమార్, సూపరింటెంట్ జి. శ్రీనివాస్, అధ్యాపకులు ,ఎన్సిసి క్యాడేట్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడపటం మీకు, మీ కుటుంబానికి క్షేమం కాదు




## వరంగల్ సిపి

వరంగల్, అక్షిత బ్యూరో: వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా మీకు, మీ కుటుంబానికి క్షేమకరం కాదని వరంగల్ పోలీస్ కమిషనర్ హితవు చేసారు. మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలతో పాటు, ఈ ప్రమాదాల కారణంగా ఇరువైపు కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా రోడ్డు ప్రమాదాల కారణంగా క్షతగాత్రులుగా మారటంతో కాదు, మరి కొద్ది మంది అంగవైకల్యంతో ఎంతో మంది వాహనదారులు, సాధరణ ప్రజలు జీవన పోరాటం చేస్తున్నారని పోలీస్ కమికషనర్ వెల్లడిరచారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకొబడుతోందని. ఇందుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతోందని, ఈ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేయడం చేయడంతో పాటు వారిని కోర్టులో హాజర్‌పర్చడం ద్వారా న్యాయమూర్తి వారికి జైలు శిక్ష లేదా జరిమాన విధించబడుతోందని.

రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీసులు గత వారం ట్రై సిటి పరిదిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నమోద్కెన మొత్తం 437 కేసుల్లో కోర్టు 1,58,200/%-% రూపాయల జరిమానా విధించడగా, 24 మంది కొర్టు జైలు శిక్ష విధించడం జరిగింది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో నమోద్కెన 158 కేసుల్లో 14 మంది జైలు శిక్ష విధించగా, 72,900 రూపాయలు జరిమానా విధించారు.

ఇదే విధంగా కాజీపేట పరిధిలో 142 కేసుల్లో 9మందికి జైలు శిక్ష, మిగితా కేసుల్లో 79,500/%-% జరిమానా, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 137 కేసులకు గాను 5,800/%-% జరిమానాతో పాటు ఒక్కరి మాత్రమే జైలు శిక్ష విధించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

ఇకన్కెనా వాహనదారులు తమ కుటుంబాలను దృష్టిలో వుంచుకోని మద్యం సేవించి వాహనం నడపోద్దని, ఇలాంటి చర్యలకు పాల్పడితే జైలు జీవితం తప్పదని పోలీస్ కమిషనర్ వాహనదారులను హెచ్చరించారు.

# వరంగల్ పబ్లిక్ స్కూల్ ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షునిగా కొల్లూరి వేణు



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ పబ్లిక్ స్కూల్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షునిగా కొల్లూరు వేలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గత 20 సంవత్సరాలుగా డ్రైవర్ ఫీల్డ్ లో రాణిస్తూ క్షేమంగా విద్యార్థులను తమ ఇండ్లకు చేరుస్తూ తన సర్వీసులో గొప్పగా రాణిస్తున్న సందర్భంగా ఇటీవల జరిగిన డ్రైవర్స్ యూనియన్ ఎన్నికల్లో కొల్లూరి వేణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

అధ్యక్షునితో పాటు గౌరవ అధ్యక్షునిగా ఎండి జహంగీర్ భాష, ప్రధాన కార్యదర్శిగా సాంబారి సత్యనారాయణ కార్యదర్శిగా కొత్తపెల్లి రాజు సహాయ కార్యదర్శిగా పొన్నం రాజ్ కుమార్ ముఖ్య సలహాదారుగా కూర్చున్న చందర్ కార్యవర్గ సభ్యులుగా కేశరాజు రాజు, ఏ భాస్కర్ ఎండి సాదిక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న డ్రైవర్లకు వేణు ధన్యవాదాలు తెలిపారు డ్రైవర్లు ఎదుర్కొనే వివిధ సమస్యల పట్ల యాజమాన్యానికి డ్రైవర్లకు ఉండే సమస్యల పరిష్కానికి ట్రాఫిక్ లో ఎదురయ్యే సమస్యలు ప్రభుత్వం నుండి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. డ్రైవర్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన వేణుకు పలు ఆటో యూనియన్ డ్రైవర్ల సంఘాలు,ట్రాలీ డ్రైవర్ల సంఘాల నాయకులు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# అభివృద్ధిలో అండగా ఉంటా

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలి

## మాజీ ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలుసుకున్న వెంకిర్యాల, ఆగిర్యాల గ్రామాల సర్పంచులు



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : కొత్తగా గ్రామాల్లో గెలిచిన సర్పంచులకు ప్రభుత్వ పరంగా అధికార పార్టీ పరంగా అండగా నిలబడతామని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిను కలిసిన కొందుర్గు మండలం వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ మరియు ఆగిరాల సర్పంచ్, శేఖర్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలుసుకొని మాజీ ఎమ్మెల్యే సన్మానించారు. సోమవారం శంషాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో కలసిన వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అన%శీ%తరం ఎన్నికైన సర్పంచ్ లు సన్మానించిన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణరెడ్డి, గోవర్ధన్ గౌడ్, జంగయ్య రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేయండి ప్రగతిని గెలవండి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : కష్టపడి పని చేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.. పల్లెలను గెలిచారు.. ఇక భవిష్యత్తులో ప్రగతిని గెలవండి.. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి.. నిత్యం ప్రజల్లో ఉండండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లకు సూచించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో కొందుర్గు మండలము వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ జంగయ్య, ఆగిరాల సర్పంచ్ ఏ. శేఖర్ రెడ్డి, వెంకిర్యాల సర్పంచ్ మోట్కూరి యాదమ్మ, ఫరూక్ నగర్ మండలం గిరాయి గుట్ట తండా సర్పంచ్ పాత్లావత్ కృష్ణవేణి స్థానిక ఎమ్మెల్యేను స్వగృహంలో కలుసుకున్నారు. ఎమ్మెల్యే శంకర్ కు పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలుపగా, ఎమ్మెల్యే కూడా వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచులు ఆదర్శవంతంగా గ్రామాల్లో పాలన చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. నిరంతరం ప్రజల కోసం కష్టపడే మనస్తత్వాన్ని అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో అపజయం ఉండదని ఈ సందర్భంగా వారికి సూచించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే పలు రహదారులు, వంతెనలు, భవనాలు గ్రామాలకు మంజూరు చేసిందని గుర్తు చేశారు. సర్పంచులు గ్రామాలలో ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు అక్కడి సమస్యలు తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, వార్డు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యం



కాజిపేట్, అక్షిత ప్రతినిధి : కాజీపేట, హనుమకొండలలో పలు డివిజన్ లలో సుమారు రూ.1.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రోజున గౌరవ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజవర్గ పరిధిలోని 47 వ డివిజ బోడగుట్ట,31 వ డివిజన్ శాయంపేట ఎస్సీ కాలనీ,8 వ డివిజన్ గుడి బండల్ లలో సుమారు రూ.1.70 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయా డివిజన్ లలో పర్యటించిన ఎమ్మెల్యే గారు నేరుగా ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ప్రతి కాలనీలో అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఇప్పటికే నియోజవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, శంకుస్థాపన చేసిన అనతి కాలంలోనే పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గతంలో పలు కాలనీల్లో కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న చాలా కాలనీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తరువాత నియోజకవర్గం ప్రత్యేక అభివృద్ధి జరుగుతున్నదని,రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన అందిస్తామని అన్నారు.

బోడగుట్ట గ్రామానికి ప్రధాన రహదారి నుంచి రోడ్డు వెడల్పు చేయాలని స్థానిక ప్రజలు కోరగా సంబధిత అధికారులకు ప్రణాళికల్ని సిద్ధం చేయాలని సూచించారు.శాయంపేట దళిత కాలనీలో చాలా వరకు నూతన రోడ్లు వేశామని మిగిలిన అన్ని రోడ్లు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,అధికారులు ఉన్నారు.



# పల్లెల్లో గులాబీ జోరు

## నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన, మద్దతుతో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు సోమవారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుని మర్యాదపూర్వకంగా కలువగా సర్పంచులు, ఉప సర్పంచ్లుగా గ్రామ వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారందరికి శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాలు పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.

మిర్యాలగూడ నియోజకవర్గంలో మండలాల వారిగా విజేతలుగా నిలిచిన మిర్యాలగూడ మండలంలో జేత్యాతండా పాశం హైమా నరసింహారెడ్డి, దొండవారిగూడెం అలకాని రమణ, భల్లునాయక్ తండ ధనావత్ కమిలి బాలాజీ నాయక్, బోట్యనాయక్ తండ బానోతు సాగర్ నాయక్, జాలుబాయితండా– బుక్య రమేష్నాయక్, కాల్వపల్లి జక్కుల ఎల్లయ్య, కొత్తగూడెం పిసికే ప్రసాద్, లక్ష్మీపురం ఆవుల మల్లారెడ్డి, సీత్యతండా ధనావత్ రవినాయక్, శ్రీనివాస్ నగర్– వాసంశెట్టి మంగమ్మ గోవిందు, సుబ్బారెడ్డిగూడెం కందుల సైదులు, తక్కెళ్ళపాడు తండా బుక్య కిషన్ నాయక్,




ఉట్లపల్లి కొనకంచి చంద్రశేఖర రావు, వాటర్ ట్యాంక్ తండా– ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, గోగువారిగూడెం కొండ అరుణసోమయ్య, గూడూరు బొగ్గరపు కృష్ణయ్య దామరచర్ల మండలంలో కేశవపురం ఆడోతు లింగానాయక్, గొనియా తండా ధనావత్ స్వాతి శ్రీనునాయక్, కొత్తపేటతండా ధనావత్ శ్రీనునాయక్, గాంధీనగర్ పోలగాని ఎల్లమ్మ వెంకటయ్య, పుట్టలగడ్డ తండా ఆంగోతు లలిత హాథిరాంనాయక్, రాజగట్టు ఆదేపు సంజీవ్ కుమార్, కల్లేపల్లి సరోజ బాషా, వాడపల్లి ఆలేటి సంధ్య సుదర్శన్, గణేష్ పహాడ్ రాతల రమేష్ నాయక్, అడవిదేవులపల్లి మండలంలో మొల్కచర్ల మాంగని ముని నాయక్, నడిగడ్డ మూడవత్ బంగారు, మాడుగులపల్లి మండలంలో తోపుచర్ల నన్నెబోయిన పార్వతమ్మ చంటి, సీతియా తండా రాయారపు వెంకన్న, కుక్కడం ఊర ప్రసన్న రాబర్ట్, గంధ్రవానిగూడెం బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్, చిరుమర్తి కూరెళ్ళ నాగమణి వెంకటచారి, వేములపల్లి గ్రామం పుట్టల సందీప్, రావులపెం సందరబోయిన చంద్రయ్య, శెట్టిపాలెం పెద్దపంగ సైదులులను సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, నల్లమోతు సిద్ధార్థ, ఎండి.యూసఫ్, అంగోతు హాతిరాంనాయక్, కుందరు వీరకోటిరెడ్డి, జి.వీరబాబునాయక్, కొండారపు నాగేశ్వరరావు, పాలుట్ల బాబయ్య, పులి జగదీష్, సచిన్నాయక్, అలుగుబెల్లి గోవింద్రెడ్డి, నంద్యాల శ్రీరామ్రెడ్డి, సైదా నాయక్, గౌరియానాయక్, రామావత్ మేషనాయక్, పొట్ల వెంకటేశ్వరరావు, వింజం శ్రీధర్, చిట్టిపోలు సైదయ్య, వంకాయల సైదయ్య, కామేపల్లి అనంతలక్ష్మి శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, తిరుపతయ్య, షేక్ ఫయాజ్, చలపతి, లాల్ అహ్మద్, సీతారాములు, పాచినాయక్, మేఘనాయక్, శ్రీనివాస్ నాయక్, సేవా నాయక్, తిరుమలగిరి వజ్రం, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, గోపాల్ రావు, నక్క నాగరాజు, రేగురి రాము, బాలనాయక్, నూకల జగదీష్ చంద్ర, కంపసాటి శ్రీనివాస్, చిమట మల్లయ్య సుధీర్ కుమార్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




## ప్రజల తీర్పుకు కట్టుబడి ఉంటా సర్పంచ్ శనిగరం స్వాతి బాబు...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** నర్మెట్ట గ్రామ సర్పంచ్ గా గెలిచిన శనిగరం స్వాతి బాబు మాట్లాడుతూ నర్మెట గ్రామ ప్రజలు నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన నా గ్రామ ప్రజలకు ఎంపిటిసి ఉన్నప్పుడు ఇప్పుడు సర్పంచ్ గా గ్రామ ప్రజల మంచిని కోరే అభివృద్ధి కోరే గ్రామ ప్రజలు, గ్రామం మంచి దారిలో వెళుతుంది అంటే గ్రామం కోసం ఒక అడుగు ముందుకు వేసే వ్యక్తినే మునుముందు కూడా మన గ్రామ అభివృద్ధి కోసమే కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇది నా విజయం కాదు నా గ్రామ ప్రజల యొక్కగణ విజయం నన్ను నమ్మినా ప్రజలు నాకు ఇంత మెజార్టీ ఇచ్చిన మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు. గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని మరోసారి పిలుపునిచ్చారు. నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఓటరు కార్యకర్తకు, వార్డ్ మెంబర్లకు అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు.

## సర్పంచిని సన్మానించిన నల్గొండ గద్దర్



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని రాఘవపురం గ్రామ సర్పంచిగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ఎరుకల యతీశ్వర్ గౌడ్ ని ప్రముఖ ఫోక్ సింగర్ రైటర్ నల్గొండ గద్దర్ స్వయంగా వచ్చి అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పల్లె మార్పును కోరింది..



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** నాగరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థి ముక్కెర లింగం ను గెలిపించుకున్నారు. ఈ సందర్భంగ సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థి ముక్కర లింగం మాట్లాడుతూ ఈరోజు మా నాగరాజు పల్లె గ్రామప్రజలు గ్రామ అభివృద్ధికి ఓటు వేశారు. పాత ప్రభుత్వానికి స్వస్తి పలికారు కొత్త అధికారానికి చోటును కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వంమే మా గ్రామనీ అభివృద్ధి చేస్తుందని కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను గెలిపించారు. గ్రామ ప్రజల మంచి కొరకు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతనాని సర్పంచ్ ముక్కర లింగం ఈ సందర్భంగా తెలియజేశారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ఓటర్లకు వార్డు మెంబర్స్ కు అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, చేర్యాల బాలయ్య, సందవేణి ,శ్రీనివాస్, గుండెల్లి యాదగిరి,పాకాల భాస్కర్,బిల్లంరాజు శనిగరం ఐలయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ ఆదేశం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** మూడవ విడత పంచాయతీ ఎన్నికలను ఎన్నికల అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ ఆదేశించారు.ఈనెల 17న జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని విసి హాల్ లో నిర్వహించిన ఎన్నికల సంఘం నిబంధనల ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఆయన ముఖ్య అతిథిగా



హాజరై ప్రసంగించారు. జిల్లాలో మూడవ విడత ఎన్నికలు జరిగే చింతలపాలెం, గరిడేపల్లి,హుజూర్నగర్, మట్టంపల్లిమేళ్లచెరువు, నేరేడుచర్ల,పాలకీడు మండలాల్లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు.జిల్లాలో మూడవ విడతలో మొత్తం 146 గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు, 1,333 వార్డ్ సభ్యులకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 22 సర్పంచ్ లు,157 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడంతో మిగిలిన 124 గ్రామ పంచాయతీల సర్పంచ్,1,176 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 30 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1,538 ఓపీఓలు 2,026 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జడ్పీ సిఈఓ వివి అప్పారావు,డీపీఓ యాదగిరి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## రాజారాంపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ రాయపూడి రామారావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** రాజారాంపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాయపూడి రామారావు తెలిపారు. నిన్న మా ప్రతినిధితో మాట్లాడుతూ తనకు సర్పంచ్ గా అవకాశం కల్పించిన రాజారాం పేట గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని రాజారాంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## పులిగిల్ల సర్పంచ్‌గా వేముల అనూష

### ఉప సర్పంచ్‌గా వడ్డేమాన్ దేవేందర్ ఎన్నిక





**వలిగొండ /అక్షిత న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏడుగురు అభ్యర్థులతో సంచలనం సృష్టించిన పులిగిల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఎట్టకేలకు కాంగ్రెస్ అభ్యర్థి వేముల అనూష పల్లెర్ల మల్లేష్ ను వరించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన వేముల అనూష కు రిమోట్ గుర్తు రావడంతో మిగతా ఆరుగురు అభ్యర్థుల కంటే సమీప ప్రత్యర్థి 303 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. దీనితో కాంగ్రెస్ కార్యకర్తలు టపాసులు పేల్చి విజయ సంకేతం చూపారు. అనంతరం మెజార్టీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ కు రావడంతో రెండవ వార్డ్ మెంబర్ అయిన వడ్డేమాన్ దేవేందర్ కు ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సర్పంచ్ వేముల అనూష మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచి బాధ్యతలు అప్పగించినందుకు, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం,పాశం స్వామి, జక్కా దామోదర్ రెడ్డి, దయ్యాల శ్రీశైలం, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ప్రచారానికి తెర



**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి :** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఓరహోరా సాగిన ఎన్నికల ప్రచారాలు తమ యొక్క అభ్యర్థులను గెలిపించుకోవాలన్న ఆయా పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు పార్టీ నినాదాలతో ప్రచారాలు కొనసాగాయి మూడవ విడత 3752 గ్రామ పంచాయతీలకు 28,406 వార్డులకు 17వ తారీకు ఎన్నికలు జరగనున్నాయి ఇప్పటికే 394 గ్రామపంచాయతీలు మరియు 7916 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని తక్షణం అప్పగించాలి

### నిర్లక్ష్యం కొనసాగితే ఖమ్మం నుంచే రాష్ట్రవ్యాప్త పోరాటం

### సమస్యల సాధన కోసం ఐక్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధం

### టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

### టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా టి. సంతోష్ చక్రవర్తి ఎన్నిక




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగ బద్దంగా పోరాడుతామని అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు.ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంఘం బాధ్యులు సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత పనిలో పట్టుదల క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేశాయని అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' చేపట్టక తప్పదని హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని జర్నలిస్టులందరికీ చెందిన సంఘమని పునరుద్ఘాటించారు. భయపడకుండా ధైర్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్ తన్నీరు శ్రీనివాస్ కుడితాడు బాపురావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్ పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ అర్వపల్లి నగేష్ అంతోటి శ్రీనివాస్ వందనపు సామ్రాట్ లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి కార్యదర్శిగా నానబాల రామకృష్ణ కోశాధికారిగా అర్వపల్లి నగేష్ ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్ మందడపు మనోహర్ వేల్పుల నాగేశ్వరరావు సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్ కాసోజు శ్రీధర్ కప్పల మధు కందబోయిన నాగకృష్ణ వేములకొండ రమేష్ మల్లెల శిల్ప నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు.

తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ తీర్మానాలు**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారం మాదిరిగానే, మృతి చెందిన జర్నలిస్టులకు కూడా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అమలు చేయాలని జర్నలిస్టుల పిల్లలకు సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల వరకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మూతపడిన ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను వెంటనే తెరిపించి, గతంలో అర్హత పొందిన లిస్టులో ఉన్న జర్నలిస్టులందరికీ బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల ఉద్యోగ భద్రత భౌతిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని అపరిష్కృతంగా ఉన్న ఇండ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వంతో సత్వర చర్చలు చేపట్టాలని జర్నలిస్టులకు న్యాయ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని అన్ని కమిటీలలో మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులు రాత్రి వేళ ఇంటికి చేరుకునే సమయంలో రవాణా భద్రతను ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని ఈ మహాసభ గట్టిగా డిమాండ్ చేసింది.

## ఆప్యాయంగా పలకరించి... అనురాగం కలబోసి....

### సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### బండ సోమారం సర్పంచ్ కాటిక జంగయ్య





**భువనగిరి/ అక్షిత న్యూస్:** బండ సోమారం సర్పంచ్ గా తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ గా ఎన్నికైన కాటిక జంగయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రోజున బండ సోమారం ఓటేసిన ప్రజలందరినీ వారి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాటిక జంగయ్య మాట్లాడుతూ తన విజయంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందన్నారు. గ్రామ ప్రజల, నాయకుల సహకారంతోనే తనకు విజయం దక్కిందన్నారు. యువకులు సైతం తన గెలుపు కోసం ఎంతో శ్రమించారని కొనియాడారు.తనపై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మక విజయమని ప్రజలు తనకు గొప్ప విజయాన్ని అందించారన్నారు. ప్రజల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా మంచి చేస్తానని చెప్పారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.

# సజావుగా ఎన్నికల ప్రక్రియ

**16న పోలింగ్ సామాగ్రి పంపిణి**

**ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ బృందాలు పిఓ.,ఓ పి.ఓ లు,జోనల్ అధికారులు విధులకు రిపోర్ట్ చేయాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన విధంగా ఈ నెల 17 వ తేదీన జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందు కు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, అడ్డాకల్, మూసాపేట్ మండలాల జోనల్ అధికారులు, ఎంపిడి.ఓ.లు, తహశీల్దార్ లు, మండల విద్యాధికారులతో పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ నిర్వహించి మూడో విడత ఎన్నికల నిర్వహణ పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ విడత ఎన్నికల పోలింగ్ ఈ నెల 17 కు ముందు రోజు నేడు ( డిసెంబర్ 16)న

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీకి క్రమ పద్ధతి లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జోన్ వారిగా, రూట్ వారిగా గ్రామ పంచాయతీలకు పోలింగ్ సామాగ్రి పంపిణీకి సీటింగ్ ఏర్పాట్లు, కౌంటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను పి.ఓ., ఓ.పి.ఓ లను వార్డ్ లకు, పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ బృందాల జాబితా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని అన్నారు.

జోనల్ అధికారులు, పి.ఓ.,ఓ.పి.ఓ.లు ఉదయం 9 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారు

ప్రత్యేకంగా హాజరు కౌంటర్ ను ఏర్పాటు చేసి వచ్చిన పోలింగ్ సిబ్బంది యొక్క హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు.మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరు కాని జోనల్ అధికారులు పి.ఓ.,ఓపి ఓ లు జాబితా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు సరిగ్గా చేసుకోవాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, .పి.ఓ లకు బ్యాలెట్ పేపర్ల తో పాటు ఫాం 9,పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీ చేయాలని అన్నారు.ఫాం 9 ప్రకారం సర్పంచ్, వార్డ్ ల వారీగా గుర్తులు,నోటా బ్యాలెట్ పేపర్లు చెక్ చేసుకోవాలని అన్నారు.

బ్యాలెట్ పేపర్ లు చేసుకుని సరిగ్గా ఉన్నాయని పి. ఓ ల వద్ద నుండి అక్నాలెడ్జిమెంట్ తీసుకోవాలని అన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో వెంటనే పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని,పోలింగ్ సామాగ్రి జనరల్, స్పెషల్, బ్యాలెట్ బాక్స్ లు ఆలస్యం చేయకుండా ఒకే సారి పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సిబ్బందికి సరి పోయే విధంగా బోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ తరవాత మధ్యాహ్నం 1 గంటకు బస్సుల్లో జోన్ రూట్ వారిగా ఏర్పాటు చేసిన బస్ లలో వెళ్లాలని సూచించారు. బస్ లు,ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు.

తహసిల్దార్ లు 100% ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసుకొని ఏ ఎ.స్.డి(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) లిస్ట్ జీ.పి వారిగా, వార్డు వారిగా పూర్తి చేసి పి.ఓ లకు అందించాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు.

పోలింగ్ సిబ్బంది సంక్షేమం కు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు..పోలింగ్ సిబ్బంది బస కు తగిన విధంగా పోలింగ్ కేంద్రాల్లో పారిశుధ్యం, టాయిలెట్ లు శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శిలు ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు

కౌంటింగ్ కు అనువైన విశాలమైన గదిని ఏర్పాట్లు చేయాలని,స్పేస్ మనుదరించి

కౌంటింగ్ కు అవసరమైన టేబుల్స్ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కౌంటింగ్ గదిలో వెలుతురు ఉండాలని,టేబుల్స్ మధ్య కూడా గ్యాప్ ఉండాలని అన్నారు.

కౌంటింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ననుసరించి వీడియోగ్రఫీ రికార్డ్ చేయాలని అన్నారు

పోలింగ్ అయిపోగానే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్తగా జరగాలని, వేగవంతంగా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. పోల్ అయిన ఓటింగ్ శాతం కచ్చితంగా ప్రతి రెండు గంటలకు (9, 11, 1.00) ఎన్నికల అధికారులకు అందించాలని అన్నారు.

ఓట్ల లెక్కింపు పూర్తి అవగానే ఎన్నికల ఫలితాలను ఆర్.ఓ, తహసిల్దార్లు, జిల్లా అధికారులకు పంపాలని, అబ్జర్వర్ అనుమతితో ఫలితాలు ప్రకటించాలని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పనిచేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు.ఒక్కొక్క మండలంకు ఒక జిల్లా అధికారిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో ఏర్పాట్లు పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి. ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, ట్రైనీ డి.పి.ఓ, నిఖిల,నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ ఖీమ్య నాయక్**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వనపర్తి జిల్లాలోని పెబ్బేరు, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతులకు మరియు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మొదటగా పెబ్బేరు మండలం, అయ్యవారిపల్లి ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యంలో తేమ తక్కువగా ఉన్న వెంటనే ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లుకు వెంటనే తరలించాలని, అలాగే దీనికి సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని కేంద్రం ఇన్‌ఛార్జ్‌ను ఆదేశించారు. అనంతరం, వీపనగండ్ల ఏఎంసీ ఏఎంసి గోదామును తనిఖీ చేశారు. ఇప్పటికే నిల్వ చేసిన ధాన్యాన్ని పరిశీలించి, ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే మిల్లులకు తరలించాలని అధికారులకు స్పష్టం చేశారు. తరువాత, చిన్నంబావి మండలం, పెద్దదగడ మరియు వెల్గొండ ఐకేపీ కేంద్రాలకు సందర్శించి కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు పురోగతిని సమీక్షించారు. ఎటువంటి ఆలస్యం లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎక్కువ మంది కూలీలను నియమించాలని సంబంధిత ఏపీఎం మరియు కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. రైతులు కూడా ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. సివిల్ సప్లై డిఎం జగన్ మోహన్, ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అస్తవ్యస్తంగా కొత్త డివిజన్ల ఏర్పాటు..

**మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** కొత్త గా ఏర్పడిన డివిజన్ ల ఏర్పాటులో శాస్త్రీయంగా లేకుండా ఉన్నాయని రీకార్డులలో లేని మురికి కాలువలను హద్దులుగా చూపించారు.సుప్రీం కోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్ లేకున్నా రోడ్ ఉన్నట్టు హద్దులు చూపించారు.కాలనీలను రెండుగా చీల్చి హద్దులుగానిర్ణయించారు.బస్తీలన్నీ ఒక డివిజన్ గా ,కాలనీ లన్నీ ఒక డివిజన్ గా విడదీశారు.ఒక డివిజన్ కు తక్కువ జనాభా,ఒక డివిజన్ కు ఎక్కువ జనాభా ను చూపించారు..అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు అధికారులు సహకరిస్తున్నారు.అభ్యంతరం తెలపడానికి కనీసం మాప్ లను కూడా ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్థంగా,ప్రజలకు వ్యతిరేకంగా,అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అనుకూలంగా అధికారులు మరియు ప్రభుత్వ తీరును నిరసిస్తూ , డివిజన్ల ఏర్పాటును తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆర్.ఎస్ పార్టీ తరపునశేరిలింగంపల్లి స్థానిక నాయకులతో కలిసి జి హెచ్ ఎం సి కమిషనర్ కర్ణన్ కి చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ని కలిసి డివిజన్ల ఏర్పాటుకు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి ,రోజా,అల్లావుద్దీన్,గౌస్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా భద్రకాళి దేవస్థానం**

# ధర్మకర్త పెళ్లిరోజు వేడుకలు

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 62 వ డివిజన్ భద్రకాళి దేవస్థానం ధర్మకర్త పాలడుగుల ఆంజనేయులు-మధు దంపతుల పెళ్లి రోజు వేడుకలు బంధు మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానుల సమక్షంలో అంగ రంగ వైభవంగా వారి స్వగృహంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ ప్రజలందరు సుఖ,సంతోషలతో ఆయురారోగ్యాలతో వర్ధిలాలి అని ఆ భద్రకాళి అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం ఐన



అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలోని మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, సోమవారం చేర్యాల మండల మండలంలోని ఆకునూరు, గుర్జకుంట, వేచరేణి, కడవేర్గు మరియు నాగపురి, ముస్త్యాల గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్, ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని లైవ్ వెబ్ కాస్టింగ్ కొరకు నెట్ కనెక్షన్ ఉండే విదంగా చూసుకోవాలి. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ లో సౌకర్యంగా ఉండేలా పెద్ద గదిని ఎంచుకోవాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. పోలింగ్ అధికారులకు ఈరోజు సాయంత్రం డిన్నర్, పోలింగ్ రోజు బ్రేక్ ఫాస్ట్, లంచ్, టీ ఇతరత్ర సదుపాయాలు అందించాలని పంచాయతీ కార్యదర్శి లను ఆదేశించారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లకు ఎవ్వరికి కూడా ఫోన్ అనుమతి లేదని చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో, ఎంపీఓ, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

**పర్యావరణ పరిరక్షణకు పచ్చదనాన్ని పెంపొందించుకోవాలి..**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి..**



**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** దుందిగల్ మున్సిపాలిటీ పరిధి దుందిగల్ డబల్ బెడ్ రూమ్ సముదాయం లో మొదటి బ్లాక్ లబ్ధిదారులు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనాన్ని కాపాడుతూ పెంపొందించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దొంతి మహేష్ ముదిరాజ్. ఏ ఆర్ సాదు యాదవ్. సల్మాన్ రాజ్ మరియు 1వ బ్లాక్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు కమిటీ సభ్యులు సతీష్ డబల్ బెడ్ రూమ్ సమ్మదాయం లో మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి చేపడుతున్న పోలింగ్ ఏర్పాట్లను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం వివరంగా పరిశీలించారు. నాలుగు మండలాల్లో జరగనున్న పోలింగ్‌కు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బ్యాక్స్ లకు సీల్, లాజిస్టిక్స్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది కేటాయింపు, భద్రతా చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.






,పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి స్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం కూడా చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, సీలింగ్ మెటీరియల్, రవాణా ఏర్పాట్లు, సిబ్బంది క పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్శనలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రాంరెడ్డి, ఆర్డిఓ ఉమారాణి, సుమా, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిబిసిడివో పుష్పలత, డి ఎస్ సి డి వో భాగ్యలక్ష్మి, సంబంధిత మండలాల తహసీల్దార్లు ఎంపిడిఓ లు అధికారులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**త్రిపురారం, అక్షిత న్యూస్ :** కార్మిక కర్షక ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అఖిలభారత సిఐటియు మహాసభల సందర్భంగా సోమవారం త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి లో ఉన్న రెడ్డీస్ ఫ్యాక్టరీ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు విశాఖపట్నంలో సిఐటియు జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 19న దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ఐక్య పోరాటాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని నిర్వీరం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ముఖ్యంగా కార్మికుల చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని దానివల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తమ హక్కుల కోసం సంఘాలు పెట్టుకునే పరిస్థితి లేకుండా పోతుందని చెప్పారు. కార్మికులకు కనీస వేతనాలు అందకుండా పోతాయని వారితో వెట్టి చాకిరి చేయించుకుంటారని విమర్శించారు. కొత్త చట్టాలను బిజెపి రాష్ట్రాలు అమలు చేస్తున్నారని తెలిపారు ఆ చట్టాలను వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం తమ రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుందని గుర్తు చేశారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత సిఐటియు జాతీయ మహాసభలను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులు ఏ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ సత్యనారాయణ ప్రసాదు రాములు నాగేందర్ జనార్దన్ సైదులు సిహెచ్ వెంకటేషులు రామాంజనేయులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రజావాణిలో 107 ఫిర్యాదులు స్వీకరణ..

**ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి..**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..**



**మేడ్చల్,అక్షిత బ్యూరో:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 107 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ,సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.